ప్రభాత సమాచారం
Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
శుక్రవారం | 18 అక్టోబర్ 2024 | 10 పేజీలు



# గుజరాత్‌లో ఎక్కువ.. ఇక్కడ తక్కువ..!

- ఆసియాలోనే ఆదిలాబాద్ పత్తికి నాణ్యమైనదన్న పేరుంది ■ మాజీ మంత్రి జోగురామన్న
- ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్ధతు ధర కల్పించడంలో విఫలమైన ప్రభుత్వాలు

4లో



జోడేఘాట్‌లో కుమ్రంభీం విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గొడం నగేష్ తదితరులు

8

# పులకరించిన.. పోరుగడ్డ

- గోండు వీరునికి ఘన నివాళులు ■ జోడేఘాట్‌లో కుమ్రంభీం వర్ధంతి
- భారీగా తరలి వచ్చిన అడవి బిడ్డలు ■ పెర్సపెన్ వద్ద సాంప్రదాయ పూజలు
- కుమ్రంభీంకు నివాళులు అర్పించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులు
- వర్ధంతి సభలో పాల్గొన్న మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ నేతలు
- జోడేఘాట్ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు
- కుమ్రంభీంతో కలిసి పోరుసల్పిన 12 గ్రామాల ఆదివాసీలకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పథకాలు, భూముల పరిరక్షణకు కమిటీ ■ టూరిజం స్పాట్‌గా జోడేఘాట్
- కుమ్రంభీం వర్ధంతి సభలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



జోడేఘాట్ కొండలు జన సంద్రమయ్యాయి.. గూడేలన్నీ పుణ్య భూమి వైపు కదిలాయి.. మహిళలు, పురుషులు తమ ఆరాధ్య దైవనికి అడవి పూలతో నివాళులు అర్పించేందుకు బారులు తీరారు.. యువకుల్లో, యువతుల్లో పాచ్యత్య సంస్కృతి ఛాయలు కనిపించినప్పటికీ తమ దైవాన్ని కొలవడంలో ఎంతో నిష్ఠత భక్తి శ్రద్ధలు కనిపించాయి.. అడవి బిడ్డల్లో వచ్చిన చైతన్యాన్ని చూసి అడవి తల్లి పులకరించింది.. జోడేఘాట్ కొండలు మౌనం పాటించాయి. కుమ్రం భీం వంశస్తులు తమ సంస్కృతి, సంప్రదాయల ప్రకారం తమ పూర్వికులను స్మరించుకొన్నారు. పెర్సపెన్‌కు ప్రత్యేక పూజలు చేసారు. కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా గురువారం జోడేఘాట్‌లో కనిపించిన దృశ్యాలు మైమరిమింప జేశాయి. దోపిడీ పిడనకు వ్యతిరేకంగా జల్-జంగల్-జమీన్‌పై హక్కుల కోసం నిజాం నవాబులతో పోరాడి వీర మరణం పొందిన గోండు వీరుడు కొమ్రం భీం వర్ధంతి ఘనంగా జరిగింది. వర్ధంతి సభకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు పటేల్, ప్రేమ్ సాగర్ రావు, హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఎస్పీ శ్రీనివాస్ రావు, భీం మనువడు సోనేరావు, ఆదివాసీ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జోడేఘాట్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

*-జోడేఘాట్ నుంచి ప్రభాత సమాచారం ప్రతినిధి*



### బాధ్యతలు స్వీకరించిన
## ట్రిపుల్ ఐటీ ఇంచార్జ్ వీసీ

**హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ క్యాంప్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన గోవర్ధన్**

బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జ్ వీసీగా సీనియర్ ప్రొఫెసర్ గోవర్ధన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ట్రిపుల్ ఐటీ ఇంచార్జ్ వీసీగా, హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఐటీ క్యాంప్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి స్వాగతం పలికారు. అనంతరం మాజీ వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు.

### కాంగ్రెస్‌లో ఇందిరమ్మ
## కమిటీల చిచ్చు

5లో

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ కమిటీల విషయంలో బోథ్ మండలంలో ఆ పార్టీ నాయకుల మధ్య చిచ్చు రగులుతోంది. కమిటీల ఏర్పాటుకు పంపిన నాయకుల జాబితాలో ఉన్న వారి విషయంలో కొందరు సీనియర్ నాయకులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. గురువారం సోనాల మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు అధిష్టానానికి లేఖ పంపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి స్థానం కల్పించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

*- బోథ్, ప్రభాత సమాచారం*

### నాణ్యమైన ధాన్యాన్ని
## కేంద్రాలకు తీసుకురావాలి

3లో

**రైతులు నేరుగా మిల్లర్లను ఆశ్రమించ వద్దు**

- ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలి
- ఈనెల 20వ తేదీలోపు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం
- అబ్దుల్లాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన నిర్మల్ కలెక్టర్ అభిలాష

ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణ్యతా ప్రమాణాల మేరకు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యంలో తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తీసుకెళ్లిన సమయంలో మిల్లర్లు ఇబ్బంది పెడితే తమకు తెలపాలన్నారు. 20వ తేదీలోపు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని, రైతులు మిల్లర్లను ఆశ్రయించవద్దన్నారు.





## అన్ని మతాలను గౌరవించాలి

**అట్టహాసంగా ముగిసిన ఉపవాస దీక్షలు**

కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ మంత్రి వేణుగోపాల చారి, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత

**మతాలను, దేవుళ్లను రాజకీయాల్లోకి లాగొద్దు**

వివరాలు 10లో

మతం ఏదైనా మానవత్వాన్ని పెంపొందించి అన్ని మతాలను సమానంగా గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి నెలకొంటుందని మంత్రి సీతక్క అన్నారు. గురువారం కల్వరి చర్చి నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్-షారోన్ నిర్వహించిన 50 రోజుల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మతాలను రెచ్చగొట్టి ఇతర దేవుళ్లపై దాడులు చేయడం హేయమైన చర్య అని, దేవుళ్లను రాజకీయాల్లోకి లాగొద్దన్నారు. కల్వరి చర్చి నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్ ప్రపంచ శాంతి కోసం ఉపవాస దీక్షలు చేయడాన్ని అభినందించారు.

ప్రభాత సమాచారం
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY



# మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం..

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని ధన్నూర్ (బి) గ్రామ ప్రజల చిరకాల కోరిక నూతన వంతెన నిర్మాణం. దీనికి గాను మూడు కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేసిన జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్కకి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఆ గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తమ గ్రామాన్ని సందర్శించి హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. అధికారులను పంపించి నివేదికలు తెప్పించుకొని ఇచ్చిన మాటను తక్కువ కాలంలో పూర్తిచేసిన మంత్రి సీతక్కకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రజలు తెలిపారు. రాష్ట్ర మంత్రికి, ఇంజనీరింగ్ అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తూ నిధుల మంజూరు విషయంలో అన్నీ తానై ముందు నడిచిన బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ధనుర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### మద్యం మత్తులో
# పంచాయతీ ఈఓ వీరంగం..

**బాసర, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

తెల్లవారు జామునే తప్ప తాగి మార్నింగ్ వాకర్స్ ను గ్రామ పంచాయతీ ఈఓ ఢీకొన్న సంఘటన బాసరలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే మేజర్ గ్రామ పంచాయతీ ఐన బాసర మండల గ్రామ పంచాయతీ ఈఓ గోవిందా రాజు వేకువజామునే తప్ప తాగి ర్యాశ్ డ్రైవింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలోనే అదే గ్రామానికి చెందిన మార్నింగ్ వాకర్స్ లో ఒకరైన విజయరావును కార్‌తో ఢీ కొట్టి గాయాలపాలు చేశాడు. అనంతరం ఎటువంటి చింత లేకుండా అలాగే వెళ్ళిపోయి గ్రామ పంచాయతీ ఎదురుగా కార్ పార్కు చేసి మద్యం సేవించి పంచాయతీ కార్యాలయంలోని టేబుల్‌పై పడుకున్నాడు. గాయాలపాలైన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న పోలీసులు ఈఓ గోవింద రాజును విచారించగా కనీసం మాట్లాడటానికైనా రావడం లేదని అక్కడే ఉన్నవారు తెలిపారు. కారులో మద్యం బాటిల్ సైతం లభించడంతో పోలీసులు కేసునమోదు చేస్తున్నట్లు తెలిపారు.



### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**లోకేశ్వరం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

గురువారం లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డు రకపు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం వారి ధాన్యం నిల్వ ఉంచే గోదాం ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కిరణ్ కుమార్, రెవెన్యూ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- దుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ తిమ్మాపూర్ జాడి గంగాధర్
- ఘనంగా దుర్గాదేవి ఎదురు కొలుపు కార్యక్రమం



**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని మండలంలోని తిమ్మాపూర్ దుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ జాడి గంగాధర్ పేర్కొన్నారు. గత సంవత్సరం గ్రామంలో నూతనంగా దుర్గాదేవి ఆలయం నిర్మించగా దుర్గా దేవికి సంబంధించిన గద్దెనిర్మాణం కోసం బుధవారం రాత్రి సాంప్రదాయం ప్రకారం మహిళలు పుట్టకు నీళ్లు పోశారు. రాత్రిలో ఆలయ పూజారులు మట్టి (బంగారాన్ని) తీసుకొచ్చి దురాగ్గదేవి గద్దెను నిర్మించారు. దుర్గాదేవి ఆలయంలో గురువారం ఉదయం గ్రామస్థులు దుర్గాదేవి ఎదురుకొలుపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు రాత్రంతా దురాగ్గదేవిని కొలిచి ఉదయాన్నే భక్తులకు హారతి, తీర్థ ప్రసాదాన్ని అందించారు. అనంతరం దుర్గాదేవి ఆలయం ముందు మేకపోతుల కోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. గ్రామం పై తల్లి ఆశీస్సులు ఉండాలని ఆలయ కమిటీ చైర్మన్, జాడి గంగాధర్, కమిటీ సభ్యులు, జాడి రాజన్న, జాడ వెంకట్, కూకటి కారి రాజలింగు జాడిపోశన్నా, ఆమెర బాల రాజు, జాడి లచ్చన్న, జునుగురి రవి జునుగురి, మల్లయ్య శంకర్, రాజ లింగు టేక్ మెట్ల శంకర్, దుర్గాదేవిని మొక్కు కున్నారు. అనంతరం ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూజారులు ఆంజనేయులు రాజన్న, దుర్గా దేవి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గోలేటి ఓసీపీకి అటవీ శాఖ
# అనుమతి ఇప్పించాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి ఓసీపీకి అటవీ శాఖ అనుమతులు త్వరతగతిన ఇప్పించాలని ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ కోరారు. ఆసిఫాబాద్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి సీతక్కను బుధవారం రాత్రి ఐఎన్టీయూసీ నేతలు ఆమెను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోలేటి ఓసీపీ ఏర్పాటుకు అటవీ అనుమతుల కోసం కొందరు అధికారులు నిర్లక్ష్యంగా, కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఓసీపీ రాకుండా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. గోలేటి ఓసీపీ ప్రారంభమైతే దాదాపు 2వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. గోలేటీ ఓసీపీ ఏర్పాటుకు అనుమతులు ఇప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని నిరూపించాలని మంత్రిని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి సీతక్క అమలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంచిర్యాల డిఎంహెచ్ఓ హరీష్ రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు సంబంధించి మందుల వివరాలు ఫార్మసిస్ట్ కృష్ణవేణి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. పిల్లలకి ఇచ్చే వ్యాక్సిన్ పరిశీలించి ఎలా వాడుతున్నారు. సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు గదులన్నీ శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. పరికరాలు, వ్యాక్సిన్లు ఉండే ఫ్రిడ్జ్ లను వాటి పని తీరును తెలుసుకున్నారు. వచ్చిన పేషంట్లతో వివరాలు అడిగి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్‌లపై ఆసుపత్రి సిబ్బందికి సూచనలు చేశారు. సిబ్బంది పనితీరు బాగా లేకపోతే చర్యలు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధులపై జిల్లాలో అప్రమత్తంగా ఉన్నామన్నారు డెంగ్యూ కేసులు కూడా తగ్గుముఖం పట్టాయి అన్నారు. జిల్లాలో మలేరియా లేదన్నారు. ఇప్పటివరకు ఒక చికెన్ గున్యా కేసు మాత్రమే నమోదు అయిందన్నారు. గవర్నమెంట్ హాస్టల్లో పనిచేసే యజమాన్యాన్ని మా ఆరోగ్య సిబ్బందిని అటాచ్ చేసి పిల్లలకు ఏ విధమైన ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బంది ఉన్నారు కాబట్టి మండల కేంద్రంలోని గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకోవాలని సూచించారు. జన్నారం మండలంలో ఇప్పటివరకు 10 సబ్ సెంటర్లు ఉండగా కొత్తగా నాలుగు సబ్ సెంటర్లు కిష్టాపూర్ ,కామన్ పల్లి, రోటిగూడ, ధర్మారం, గ్రామాల్లో మంజూరు అయ్యాయన్నాఉ. కార్యక్రమంలో, డాక్టర్ ఫైజ డిఎస్ఓ, బుక్క వెంకటేశ్వర్లు డిఎంఓ, సిబ్బంది పాల్గొన్నారు.

# భీం ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కొమురం భీం వర్ధంతి సందర్భంగా స్థానిక కేబీ ప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని తక్కుగూడలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్, జంగల్, జమిన్ కోసం, ఆదివాసుల హక్కుల సాధనకు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం అన్నారు. అటవీ హక్కుల సాధనకు నిరంతరం పోరాడారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ భీంను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అలాగే భీం వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కేబీ కాంప్లెక్స్ లోని భీం విగ్రహానికి బీజేపీ, ఆదివాసీ, మాల సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ, పలు సంఘాల నాయకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు రితేష్ రాథోడ్, సుషిల్ కుమార్, రమేష్, కొండేరి రమేష్ పాల్గొన్నారు.



### స్వగ్రామానికి చేరుకున్న
# సంపంగి రాయమల్లు మృతదేహం



**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన సంపంగి రాయమల్లు బతుకు తెరువు కోసం కుర్దిస్తాన్, వెళ్లి ఆగస్టు 21న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆ మృతదేహాన్ని ఇండియాకు తీసుకు రావడంలో ఇరాక్ దేశంలో ఉన్న ఎల్ల స్వామి చింతగూడ గ్రామస్తులు సహకరించారని వారి తల్లిదండ్రులు మల్లయ్య, లక్ష్మి తెలిపారు. సంపంగి రాయ మల్లుకు భార్య పిల్లలు లేరు. మృతదేహాన్ని ఇంటికి తీసుకురావడానికి సహకరించిన ఎన్నారై శాఖ చిట్టి బాబుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. చింతగూడ గల్ఫ్ అసోసియేషన్, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వినయ్‌కుమార్, మురలీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సిరీస్‌కుమార్, బద్రి నాయక్, అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలి

- వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- 20వ తేదీలోపు కొనుగోళ్లు ప్రారంభిస్తాం
- రైతులు ప్రభుత్వ ప్రమాణాలు పాటించాలి..



**లోకేశ్వరం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
20వ తేదీలోపు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యంలో తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తీసుకెళ్లిన సమయంలో మిల్లర్లు ఇబ్బంది పెడితే తమకు తెలపాలని సూచించారు. ఈనెల 20వ తేదీలోపు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తాం అన్నారు. ఈనెల 18 సాయంత్రంలోపు కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులను సరఫరా చేస్తామని తెలిపారు. అలాగే 20వ తేదీలోపు కొనుగోళ్లు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ట్రాన్స్‌పోర్టర్లతో సమావేశం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వాతావరణంలో మార్పులు వస్తున్నందున ధాన్యం తడిచిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**గ్రామకంఠం ఏర్పాటు చేయండి...**
తమ గ్రామానికి అధికారులు ఇంతవరకు గ్రామ కంఠం ఏర్పాటు చేయలేదని, దీంతో ప్రభుత్వ అవసరాల కోసం భూమి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కొనుగోలు కేంద్రాలు, తదితర అవసరాల కోసం గ్రామస్తులు డబ్బులు పోగు చేసి భూమిని కొనుగోలు చేసినట్టు వివరించారు. వీలైనంత త్వరలో సర్వే చేయించి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే గతంలో చేసిన సర్వే వివరాలు రేపటిలోగా అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, తహసీల్దార్ మోతిరామ్‌పాల్గొన్నారు.



## విద్యతో పాటు క్రీడలు ముఖ్యం



**శ్రీరాంపూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
విద్యార్థి దశలో చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు అంతే ముఖ్యమని ఫెన్సింగ్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కనపర్తి రమేష్, క్రీడా సమాఖ్య కార్యదర్శి లు చెరుకు ఫణి రాజా, బాబురావు అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ప్రాంతం ప్రగతి మైదానంలోని సిఇర్ క్లబ్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ స్కూల్ గేమ్స్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యం ఫెన్సింగ్ అండర్ 14,17,19 సంవత్సరాల బాల, బాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడలు 2002 సంవత్సరంలో ప్రారంభమయ్యాయని, 100 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారని పేర్కొన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, సర్టిఫికెట్లు పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడాల లో రాణించాలని కోరారు. జిల్లాలో ఫెన్సింగ్ క్రీడా అభివృధికి మండల, జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేష్, చెరుకు అనిల్, సీనియర్ క్రీడాకారులు ఈదునూరి వెంకటేష్, ఎర్ర కిషోర్, పీఈటిలు రాజేందర్, కుమార్, దేవేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాసిపేట-1వ గనిపై నిరసన




**కాసిపేట, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
100 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా సింగరేణి కార్మికుడు వరుసగా మూడు రోజులు విధులకు గైర్ హాజరైతే ఏరియా జిఎం నుండి అనుమతి (అలోస్లిప్) తీసుకోవాల్సిందే' అని యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ(సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఫస్ట్ షిఫ్ట్ లో యూనియన్ నాయకులు , కార్మికులు మేనేజర్ కార్యాలయం ఎదుట నిరసన కారిక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా గని పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మినారాయణ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల పట్ల ఇలా మొండిగా వ్యవహరించడం సరైనది కాదని, కార్మికుల పక్షాన పోరాడడానికి ఏఐటీయూసీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరి,వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్,మైనింగ్ స్టాఫ్ నాయకులు శంకర్, బల్లం శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పార్వతి సురేష్, షిఫ్ట్ ఇంచార్జ్ సంపత్, లింగన్న, రఘురాం, కొలకాని శ్రీనివాస్, బియ్యాల రాజన్న,సురేష్,ధరం కుమార్, వేణు తదితర కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**నిర్మల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు జాతి గుర్తుంచుకునే రోజని రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన వాల్మీకి. మహర్షి ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. రామాయణం, మహాభారతం సారాంశాలను ఈతరం విద్యార్థులకు తెలియజేయాలనీ, ఇలాంటి గొప్ప వారి చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, సిపిఓ జీవరత్నం, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన
## వేగవంతంగా పూర్తి చేయాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

**నిర్మల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్‌పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా ఎక్కువ లాగిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి వివరాలను నమోదు చేసి, అధికారులకు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్ఓ భుజంగ్ రావ్, నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు రాజు, రాజేష్ కుమార్, మనోహర్ లు డీపీఓ శ్రీనివాస్, రెవెన్యూ, ఇరిగేషన్, పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మందమర్రి మున్సిపాలిటీలో వాల్మీకి జయంతి

**మందమర్రి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి సంస్కృత సాహిత్యంలో గొప్ప పేరున్న మహాకవి అని ఈయనను సాంస్కృతిక భాషకు ఆదికవిగా గుర్తించారని శ్లోకం అనే ప్రక్రియను కనుగొని రామాయణము భారతీయ రాజ్యంలో ఆదికావ్యంగా సంస్కృతంలో రచించిన మహాకవిగా ప్రసిద్ధి చెందారని అన్నారు. దేవనాగరి భాష అనబడిన సాంస్కృత భాషలో రామాయణం రచించి శ్రీరాముడిలాంటి మహనీయుని చరిత్రను మానవాళికి అందించిన గొప్ప వ్యక్తి అని భారతదేశ ఖ్యాతిని ప్రపంచాన్ని చాటిన మహా రచయిత వాల్మీకి మహర్షి అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెలిగొండ వెంకటేశ్వర్లు.. మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఎం.సుమతి.. అసిస్టెంట్ ఇంజనీరు అచ్యుత్.. ఇన్చార్జి మున్సిపల్ మేనేజర్ పి కృష్ణ ప్రసాద్.. శానిటరీ ఇన్స్పెక్టర్ వి.శ్యాంసుందర్.. సిస్టమ్ మేనేజర్ శిరీష్.. డీఈవో నరహరి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక



జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

## పత్తికి మద్దతు ధర మనకంటే
# గుజరాత్‌లో ఎక్కువ ఎందుకుంది.?

**ఆసియాలోనే ఆదిలాబాద్ పత్తి నాణ్యమైందన్న పేరుంది - మాజీ మంత్రి జోగురామన్న - రైతులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**



**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
పత్తి పంటలో ఆదిలాబాద్‌కు ఆసియాలో పేరుందని, కానీ ఇక్కడి కంటే గుజరాత్ పత్తికి మద్దతు ధర ఎక్కువగా ఎందుకు ఉందో బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేవలం గుజరాత్ కు పీఎంలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆదిలాబాద్ పత్తికి డిమాండ్ ఉన్న కూడా ఇక్కడ క్వింటాల్ కు రూ.7500 ప్రకటించి దానికి కూడా 8 నుంచి 12 శాతం మేలిక పెట్టారన్నారు. కానీ గుజరాత్ లో పత్తికి మాత్రం రూ. 8800 ప్రకటించారని తెలిపారు. గుజరాత్ పత్తి కంటే ఆదిలాబాచ్ పత్తి ఎంతో నాణ్యమైందన్నారు. కానీ ఇక్కడ మద్దతు ధర తక్కువగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. మద్దతు ధరలపై ఇతర రాష్ట్రలకు రైతుల సంఘాల ప్రతినిధులు, రైతులను తీసుకెళ్లి పరిశీలించాలన్నారు. బీఆర్ఎస్ హయంలో తాము అలా చేశామని గుర్తు చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికి వచ్చిన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన మద్దతు ధర, కొనుగోళు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో విఫలమాయ్యయని ఆరోపించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అజయ్, రైతు సమన్వయ అధ్యక్షులు రోకండ్ల రమేష్, విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, యూనిస్ అక్బాని, రాజు, పరమేశ్వర్, సేవ్వా జగదీష్, బట్టు సతీష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---

### వాల్మీకి మహర్షిని
## ఆదర్శంగా తీసుకోవాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**కలెక్టరేట్ అధికారికంగా వాల్మీకి జయంతి**



**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోని విద్యను అందరికి అందించేల చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో కలిసి ఆయన ముఖ్య అథితిగా హాజరై వాల్మికి చిత్రపటానికి పూలామలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాల్మికి జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా సమీకృత బీసీ భవనాలు, వసతి గృహాల సమస్యలను గుర్తించి పరిష్కరించి బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. రామాయణం రచించిన వాల్మికి మహర్షిజీవిత చరిత్ర అందరికి తెలియాలన్నారు. అందుకే ప్రభుత్వం కూడా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆయన ఆలోచన విధానాలతో పాటు రామాయంలోని అంశాలను ప్రతి పాత్యంలో ఉన్నాయన్నారు. విద్యపై శ్రద్ధ తీసుకుంటు తమ పిల్లలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లేల ప్రతి తల్లిదండ్రి కృషి చేయాలని సూచించారు. సమీకృత బీసీ భవన నిర్మాణం అసంపూర్తిగా ఉందని వాటిని పూర్తి చేసేల మంత్రి దృష్టికి తీసుకెళ్తానని, అదే విధంగా వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

**ఉపాధి అవకాశాలు కల్పించేలా రుణాలు ఇవ్వాలి...**
ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రామాయణం రచించిన వాల్మికి మహర్షి గురించి నేటి తరం వారికి తెలియజేసేల ప్రభుత్వం జయంతి ఉత్సవాలను నిర్వహించడం సంతోషకరమన్నారు. బీసీలు ఆయనను ఆదర్శంగా తీసుకుంటు ముందుకు సాగాలన్నారు. పట్టణంలో రూ.ఐదు కోట్లతో నిర్మించ తలపెట్టిన సమీకృత భవనంతో పాటు కొన్ని వసతి గృహాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బీసీ యువతి ఉపాధి లేక రోడ్డున ఉన్నారన్నారు. బ్యాంకులో రుణం తీసుకుందామంటే అర్హత, షురిటికి ఎలాంటి ఆస్తులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకర్లు వారికి ఉన్న రుణ లక్ష్యాలను పూర్తి చేసేల బీసీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేల రుణాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, బీసీ వెల్ఫర్ అధికారి రాజలింగు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 21న జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఐటీఐ కళాశాల పాస్ అయిన విద్యార్థులకు ఈనెల 21 న ఆదిలాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని పలు ప్రముఖ ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు ఈ మేళా లో పాల్గొని శిక్షణార్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. మేళాలో పాల్గొనేవారు apprenticeship.gov.in పోర్టల్‌లో నమోదు చేసుకోని తగిన పత్రాలతో హాజరుకావలన్నారు. ముఖ్యంగా టిఎస్ ఆర్టిసి, అష్ట లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్, ఐటీసి ఫుడ్స్ వంటి ప్రముఖ సంస్థలు ఇందులో పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఐటీఐ పాస్ అయిన విద్యార్థులు ఈ శిక్షణా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఈ 9491460060 నంబరును సంప్రదించాలన్నారు.

---

### ముధోల్ నియోజకవర్గాన్ని
## అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా



**ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్**

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆయన క్యాపు కార్యాలయంలో గురువారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాను గెలిచినప్పటి నుంచి నియోజకవర్గంలో 2500 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఆడపిల్ల పెళ్లి చేసిన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం సకాలంలో అందించినట్టు చెప్పారు. ముధోల్ లో పాలిటెక్నిక్ కళాశాల, ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్ర ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రూ.30 కోట్లతో ముధోల్ నుండి పంచగుడి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ఇటీవల ప్రారంభించినట్టు తెలిపారు. ప్రజాసేవే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు నర్సాగౌడ్, మోహన్ రెడ్డి, తాటివర్ రమెష్, సప్పటోళ్ల పోతన్న, కదం సంతోష్, దత్తాద్రి, లక్ష్మీ నారాయణ, బత్తినోడు సాయినాథ్ పాల్గొన్నారు.

---

## యువకుడి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
యువకుడి చొరవతో అధికార యంత్రాంగం కదిలింది. వివరాల్లోకి వెళితే... మండల కేంద్రంలోని పెద్దవాగుపై గల బ్రిడ్జిపై మూడు నెలల క్రితం పెద్ద గుంత పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గమనించిన గ్రామానికి చెందిన బోనగిరి కిరణ్ కుమార్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదపై జిల్లా కలెక్టర్ ఆర్అండ్‌బి అధికారులకు వివరణ కోరారు. ఈ మేరకు బుధవారం ఆర్అండ్‌బి ఈఈ నర్సయ్య 20 రోజుల్లో గుంతకు మరమ్మతులు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్‌కు వివరణ పంపారు. ఈ మేరకు ఫిర్యాదు చేసిన యువకుడికి ఫోన్‌లో ఈ విషయాన్ని ఈఈ నర్సయ్య తెలియజేశారు. బోనగిరి కిరణ్ కుమార్ చేసిన పనికి పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలి

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
పాడి రైతులు పశువులకు వ్యాపించి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను విధిగా వేయించాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ముధోల్ మండల కేంద్రంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చున్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

---

### పెండింగ్‌లోని ధరణి దరఖాస్తులను
## త్వరగా పరిష్కరించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల్లో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణి, పౌర సేవల గుర్తింపు పత్రాలకు సంబంధించిన వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కరించిన తర్వాత దరఖాస్తుదారులు పరిష్కారానికి సంబంధించిన వివరాలను తెలియజేయాలన్నారు. ఒకవేళ దరఖాస్తును రిజెక్ట్ చేసినట్టయితే దానికి సంబంధించిన కారణాలను రిమార్కుల విభాగంలో పొందుపరచాలాన్నారు. వివాదాస్పద అంశాలతో కూడుకున్న భూ సమస్యల పరిష్కార విషయంలో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యను పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు అందించే పౌర సేవల గుర్తింపు పాత్రల జారీలో ఆలస్యం చేయకూడన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముభాకరక్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించాలన్నారు. ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్ఓ భుజంగ్ రావ్, సీపీఓ జీవరత్నం, అన్ని మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## హక్కుల కోసం పోరాడిన

# మహావీరుడు కుమ్రం భీం

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆదివాసుల ఐక్యత, హక్కుల కోసం పోరాడిన మహావీరుడు కుమురం భీం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. హిరాసుక జాగృతి సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట నిర్వహించిన 'కుమురం భీం వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అథితిగా హాజరయ్యారు. ముందుగా ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం పూజలు చేశారు. అనంతరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హీరసుక ఆలయంలో పూజలు చేశారు. అంతకు ముందు జెండాను అవిష్కరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ భీం ఆదివాసుల ఐక్యత, జల్ జంగల్ జమీన్ కోసం నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు ఆదివాసుల హక్కుల గురించి తెలుసుకోని పుస్తకాన్ని రచించారని గుర్తు చేశారు. భీం స్ఫూర్తితో ఆదివాసుల హక్కుల కోసం ప్రభుత్వంతో పాటు అధికారులు పని చేస్తున్నారన్నారు. ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదివాసుల సమస్యలను తెలుసుకోవడానికి ఉట్నూర్ లో సారమేడి, పటేళ్లు, ఆదివాసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారన్నారు. ఆదివాసులు ఐక్యంగా ఉంటూ సమస్యలను సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, అదనపు ఎస్పీ సురేందర్రావు, డీఎస్పీ జీవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఆదివాసీ సంఘాల నాయకులు సిడం రాంకిషన్, తనజీ, మాదవ్, రేణుక పాల్గొన్నారు.

**కొమురం భీంకు ఎమ్మెల్యే నివాళి...**

నిరాంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసులకు అండగా పోరాడిన గొప్ప వీరుడు కుమురం భీం అని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. గురువారం కుమురం భీం 84వ వర్ధంతిని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోకి కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడం చేసిన గోప్పవీరుడు భీం అని ఎమ్మెల్యే కొనియాడారు. మారుతున్న పరిస్థితులకు ఆదివాసుల జీవితల్లో వెలుగులు నింపాల్సిన అవసరముందన్నారు. భీం ఆశయ సాధనకు పార్టీలు, ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఆదివాసుల సంక్షేమానికి కేంద్రం నిధులు విడుదల చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని, కాంగ్రెస్ కూడా అలానే వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమలో పార్టీ నాయకులు లాలామున్న, నైతం రవీందర్, దశరథ్ పటేల్, రకేష్, నగేష్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుమురం భీంకు ఘన నివాళులర్పించారు. కుమురం భీం చౌరస్తాలోని భీం విగ్రహానికి మాజీ మంత్రి, పార్టీ అధ్యక్షుడు జోగు రామన్న పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి త్యాగలను స్మరిస్తు నినాదాలు చేశారు. గతంలో ఎన్నో పార్టీలు పాలించిన కుమురం భీంను ఎవరు కూడా గుర్తింపు ఇవ్వలేదని రామన్న అన్నారు. ఉద్యమ నాయకుడిగా ఉన్న సమయంలోనే కేసీఆర్ జోడేఘాట్ ను సందర్శించి తెలంగాణ వస్తే అధికారికంగా వేడుకలను నిర్వహించడంతో పాటు గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత 25 కోట్లతో జోడేఘాట్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, భీం చరిత్రను తెలిసేల మ్యూజియంను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాబాయి, పార్టీ నాయకులు ఆజయ్, పరమేశ్వర్, రోకండ్ల రమేష్, ప్రహ్లాద్, అజీజ్, నారాయణ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమురం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని కుమురం భీం చౌరస్తాలో భీం విగ్రహానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి పులమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భీం ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గిమ్మ సంతోష్, నగేష్, షకీల్, ఏవన్, శ్రీలేక, రఫీక్, లోకప్రవీణ్ రెడ్డి, నర్సింగ్, రాము ఉన్నారు.

# మహర్షి వాల్మీకి ఆదికవిగా అందరికీ ఆదర్శనీయం







### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

రామాయణ మహాకావ్యం రూపకర్తగా, ఆదికవిగా అందరికీ సుపరిచితుడైన మహర్షి వాల్మీకి మనిషి తలుచుకుంటే ఏమైనా సాధించగలడని నిరూపించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రాజు ఏ విధంగా పరిపాలించాలి, ప్రజలు ఏ విధంగా పరిపాలించబడాలి అనేది తెలుపడంతో పాటు కుటుంబ వ్యవస్థలో తల్లిదండ్రులు, పిల్లలు ఎలా మెదలాలి అనేది రామాయణ మహాకావ్యం ద్వారా వివరించారని తెలిపారు. తెలుగు సాహిత్యానికి వాల్మీకి చేసిన సేవలు మరువలేనివని, అటవీ తెగకు చెందిన బోయవానిగా జన్మించి రామాయణం మహా గ్రంథాన్ని 23 వేల శ్లోకాలతో, 7 ఖండములతో ఆదికావ్యంగా పూర్తి చేసి మహర్షిగా మారారన్నారు. మహర్షి వాల్మీకి అందరికీ ఆదర్శప్రాయుడని, మహనీయులు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సత్ప్రవర్తనతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి.వినోద్ మార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బొరిగాంలో శిశువు మృత దేహం లభ్యం..



**సారంగాపూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

గుర్తుతెలియని మగ శిశువు మృతదేహం లభ్యమైన ఘటన మండలంలోని బొరిగాం గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే.. గురువారం బొరిగామ్ గ్రామ శివారులోని కల్వర్టు వద్ద నీటిలో ఒక మగశిశువు మృతదేహం కనిపించగా గ్రామస్తులు పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శిశువు మృతదేహానికి జలారుల సాయంతో బైటకు తీసి పోస్టమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లను గురువారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరిస్తు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సైన్స్ సంబరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇందుకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయలన్నారు. 8,9, 10వ తరగతి ప్రతి విద్యార్థి చేత ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ రాయించేలా కృషి చేయాలన్నారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 8 9 10 తరగతి ప్రతి విద్యార్థి ఈ పరీక్ష రాసేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షులు సామ రామ్ రెడ్డి, ప్రకాష్ అధ్యక్షులు ఉమకంత్, ప్రధాన కార్యదర్శి ఉషన్న, జిల్లా కోశాధికారి లింగారెడ్డి జిల్లా నాయకులు గంగన్న, లింగన్న, శ్రీధర్ బాబు, నాగరాజు, రాజు, రవీందర్, రామ చంద్రయ్య, లక్ష్మారెడ్డి, బి.ఎన్.రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో ఇందిరమ్మ కమిటీల చిచ్చు

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ అధిష్టానం ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ కమిటీల విషయంలో బోథ్ మండలంలో పార్టీ నాయకుల మధ్య చిచ్చు రేగుతుంది. ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు విషయంలో పంపిన నాయకుల ప్రాబబుల్స్ జాబితాలో ఉన్న నాయకులకు వ్యతిరేకంగా కొందరు సీనియర్ నాయకులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. గురువారం నూతన సోనాల మండలానికి చెందిన కాంగ్రెస్ కమిటీ నాయకులు అందరూ మూకుమ్మడిగా అధిష్టానానికి వ్యతిరేకంగా ప్రెస్ నోట్ ఇచ్చారు. ఇందిరమ్మ కమిటీల విషయంలో దసరా కి వచ్చి దీపావళి కి వెళ్లిపోయే నాయకుల పారాశుట్ లీడర్ల ఇన్వాల్మెంట్ నీ సహించం అని తుల అరుణ్ మరియు బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ను హెచ్చరించారు. బీజేపీ, బిఆరెస్ పార్టీ నుండి వచ్చిన వాళ్ళని ఇందిరమ్మ కమిటీ లో పేర్లను ప్రతి పాధించడాన్నీ సోనాల మండల కాంగ్రెస్ నాయకులు



తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వెంటనే ఇందిరమ్మ కమిటీల జాబితాను వెనక్కు తీసుకోవాలని కష్టపడ్డా నిజమైనా కాంగ్రెస్ కార్యకర్తలని కమిటీ లో తీసుకోవాలని లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. చూడాలి ఇందిరమ్మ కమిటీల రాద్దాంతం ఎంతవరకు వెళ్తుందో చూడాలి మరి.



## ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌కు సన్మానం..

**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో అదిలాబాద్ ఎస్సి స్టడీ సర్కిల్ నుండి 26 మంది ఎంపిక కావడం హర్షణీయమని ఆదిలాబాద్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అస్తక్ సుభాష్ అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపిక కావడానికి కృషిచేసిన స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.రమేష్ ను గురువారం స్టడీ సర్కిల్‌లో సన్మానించారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో దాదాపు 225 మంది నిరుద్యోగులకు, ఉద్యోగాలు కల్పించడం అభినందనీయమని తెలిపారు. బొజ్జమహేందర్, గోవర్ధన్ సావాపురే లఖన్ ఉన్నారు.

## వాల్మీకిని ఆదర్శంగా తీసుకుందాం

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**

వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో నడవాలని ముథోల్ వాల్మీకి యూత్, ముదిరాజ్ సంఘం సభ్యులు పేర్కొన్నారు. గురువారం రోజు ముథోల్ మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతంలో రచించి సమాజ సేవకు మార్గదర్శకుడిగా భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి మహర్షి అనుగ్రహంతో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందవచ్చునని శాస్త్రాలు పండితులు చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో వాల్మీకి యూత్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

ప్రభాత సమాచారం
MOVIE TIME

## హే తార...

**యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్** నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మూవీ 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. ఈ చిత్రం నవంబర్ 8న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను దర్శకుడు సుధీర్ వర్మ డైరెక్ట్ చేయగా ఇటీవల ఈ చిత్ర టీజర్ రిలీజ్ అయ్యింది. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కడంతో ఈ సినిమాపై ఆసక్తి పెరిగింది. ఇక ఈ సినిమా నుండి తాజాగా 'హే తార' అనే ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు కార్తీక్ సంగీతం అందిస్తున్నాడు. ఈ పాట పూర్తి మెలోడి సాంగ్‌గా ఉండటంతో ప్రేక్షకులకు నెమ్మదిగా ఎక్కుతోంది. ఈ సినిమాలో నిఖిల్ లవర్ బాయ్ లుక్‌లో కనిపిస్తుండటంతో ఈ సినిమాను చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమాలో అందాల భామలు రుక్మిణి వాసంత్, దివ్యాంశ కౌశిక్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



## ఫౌజీతో నమితా ప్రమోద్

హను రాఘవపూడి-ప్రభాస్ కాంబినేషన్‌లో సినిమా వస్తుందనే విషయం తెలిసిందే. ఫౌజీ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. పాపులర్ మలయాళ భామ నమితా ప్రమోద్ ఈ మూవీలో సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రాలేదు. నమితా ప్రమోద్ ఇప్పటికే తెలుగులో చుట్టాలబ్బాయి, కథలో రాజకుమారి సినిమాల్లో నటించింది. మరి ప్రభాస్ సినిమాపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఫౌజీ హనురాఘవపూడి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

## అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి.. క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి.. హీరోగా మారిన వారి జాబితాలో ముందు వరుసలో ఉంటాడు ప్రదీప్ మాచిరాజు. 30 రోజుల్లో ప్రేమించడం ఎలా? సినిమాతో హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రదీప్‌కు హీరోగా మంచి మార్కులే పడ్డాయి. చాలా రోజుల తర్వాత రెండో సినిమాను ప్రకటించేశాడు ఈ స్టార్ యాంకర్. ప్రదీప్ ఈ సారి పవన్ కల్యాణ్ సినిమా టైటిల్‌పైనే కన్నేశాడు. ప్రదీప్ నటిస్తోన్న తాజా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరోయిన్లు ఒకరినొకరు చూసుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న స్టిల్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ఓ వైపు అందమైన ఊరు, మరోవైపు ఆయుధాలు చేత బట్టిన గ్రామస్తులు, క్లాస్ రూంలో ప్రదీప్, ఇంట్లో హీరోయిన్ కనిపిస్తున్న విజువల్స్‌తో కట్ చేసిన మోషన్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.




## 50 డేస్.. పుష్ప కౌంట్ డౌన్

పుష్ప-2 దిరూల్ కోసం భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురు చూస్తోంది. ఇక 'పుష్ప-2' ది రూల్ కు కౌంట్ డౌన్ స్టార్ అయ్యింది. మరో50 రోజుల్లో అంటే డిసెంబరు 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఐకాన్‌స్టార్ మాసివ్ లుక్‌తో పుష్పరాజ్‌గా రూల్ చేయడానికి సింహాసనం అధిష్టించిన ఓ పోస్టర్‌ను వదిలారు. అంతేకాదు డిసెంబరు 6న భారతీయ సినిమాలో ఆ రోజు ఓ సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుందని హింట్ ఇచ్చారు. మీరు ఎంత ఊహించుకుంటే అంతకు మించి.. అస్సలు తగ్గేదెలేలా చిత్రం ఉండబోతుందనే విశ్వాసంతో ఉన్నారు చిత్ర మేకర్స్. ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు.



## కుమ్రంభీంకు ఘన నివాళి



**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఇందనపల్లి కొమురం భీమ్ చౌరస్తా లో ఉన్న కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాపర్ అలీఖాన్ మాట్లాడుతు ఆదివాసీ ముద్దు బిడ్డ, గొప్ప పోరాట యోధుడు అని జల్ జంగిల్ జమిన్ కోసం పోంటం చేసిన గొప్ప వ్యక్తి కొమురంభీం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుని తో పాటు టౌన్ ప్రెసిడెంట్ దుమల్ల రమేష్ పాక్స్ చైర్మన్ అల్లం రవి మాజీ ఏ ఏం సి చైర్మన్ ముత్యం సతీష్, సీనియర్ నాయకులు ఇసాక్, ఎస్సి సెల్ అధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య, మాజీ,సర్పంచ్ లు మాజీ ఎంపిటిసి లు, అల్లం వెంకటరాజాం, కస్తూరి భూమన్న, లక్ష్మి నారాయణ, యువజన నాయకులు దుమల్ల ప్రవీణ్, కనగంటి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

### బీఎంఎస్ యూనియన్
## ముఖ్య కార్యకర్తల సమావేశం

**శ్రీరాంపూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
శ్రీరాంపూర్ ప్రాంతంలోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం కార్యాలయంలో బిఎంఎస్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథులుగా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, జనరల్ సెక్రెటరీ యతిపతి సారంగపాణి విచ్చేసి యూనియన్ కార్యకలాపాల గురించి చర్చించారు. యూనియన్ అభివృద్ధికై శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, డివిజన్ సెక్రటరీలుగా గొల్ల మహేందర్, శాంతం సంపత్ లను నియమిస్తున్నట్టు ప్రకటించారు. ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గూడ శ్రీకాంత్ ట్రెజరర్, బొంపల్లి రమేష్ , బోయిన మల్లయ్య, జల్లా తిరుపతి, గోళ్ళ మహేందర్, రాజకుమార్, కిరణ్ కుమార్, రమేష్, విజయ్ కుమార్, చంద్రశేఖర్, కలవైన స్వామి పాల్గొన్నారు.




## తాళం వేసిన ఇంట్లో చోరీ..

**లోకేశ్వరం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండలంలోని హవర్గ గ్రామంలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ దిగంబర్ తెలిపిన వివరాల ప్రకారం.. హవర్గ గ్రామానికి చెందిన తున్గోళ్ళ గంగాధర్ కుటుంబీకులతో కలిసి తన అత్తగారి ఇంటికి జగిత్యాల జిల్లా మండల కేంద్రమైన మల్లాపూర్ కు మంగళవారం వెళ్ళాడు. గురువారం ఉదయం 8 గంటలకు తిరిగి వచ్చే సరికి గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగల గొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళం పగల గొట్టి ఒక లక్ష 30 వేల నగదు, 10 గ్రాముల బంగారంను దోచుకెళ్ళారని తెలిపారు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.



# కూరగాయల మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కూరగాయల సముదాయానికి గుండా మల్లేష్ నామకరణం చేయాలని గురువారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌కు, ఎమ్మార్వోకిమున్సిపల్ కమిషనర్‌కు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు మెమోరాండంలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి రాష్ట్ర మహిళా సమాఖ్య నాయకురాలు గుండా సరోజ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ మంచిర్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య దాగం మల్లేష్ బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ జిల్లా సమితి సభ్యులు అక్క పెల్లి బాపు గుండా చంద్రమాణిక్యం మేకల రాజేశం పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్ పట్టణ కోశాధికారి మంతెన రమేష్ పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం బొంకూర్ రామచందర్ బొల్లం తిలకంబెడ్కర్ పుట్టా శ్రీనివాస్ మరియు నాయకులు రత్నం ఐలయ్య రాయ మల్లు రావ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

**బెజ్జూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన టాకిరే గణపతి ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడంతో బెజ్జూరు మండలం మాలి సంఘం అధ్యక్షులు ఆదే అశోక్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. సిద్దాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ టాకిరే సదాశివ్ -లక్ష్మి దంపతుల కుమారుడు గణపతి తెలుగు పండితుడుగా ఉద్యోగం సాధించి పెంచికలపేట మండలం కొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు.



# నేల రకాన్ని బట్టి పత్తి విత్తన సాగు చేయాలి

### జిల్లా వ్యవసాయాధికారి కల్పన




**కాసిపేట, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
పత్తి రైతులు నేల రకాన్ని బట్టి విత్తన యాజమాన్య సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధిస్తారని జిల్లా వ్యవసాయాధికారి కల్పన అన్నారు. గురువారం నాగ్‌పూర్ జాతీయ పత్తి పరిశోధన సంస్థ బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నిర్వహించిన అధిక సాంద్రత-పత్తిలో క్షేత్ర దినోత్సవం కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. చీడపీడల నివారణపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, వ్యవసాయాధికారులు చెప్పిన సూచనలను పాటించాలని సూచించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ శివకృష్ణ మాట్లాడుతూ జాతీయ పత్తి పరిశోధన సంస్థ రైతులకు యాజమాన్య పద్ధతులపై పత్తి రైతులకు శిక్షణ ఇస్తుందన్నారు.

జాతీయ ఆహార భద్రత మిషన్ కింద ఉత్తమ పద్ధతుల ద్వారా పత్తి ఉత్పాదకతను పెంచేలా జిల్లా వ్యాప్తంగా 187 ఎకరాల్లోని రైతు క్షేత్రాల్లో ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా రైతులు పత్తి సాగులో మెళకువలు నేర్చుకుంటారని తెలిపారు. అనంతరం పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త సునీల్ మహా జన్ అధిక సాంద్రత పత్తి సాగు ప్రాముఖ్యత, నేల రకాలు, విత్తన ఎంపిక, చీడపీడల నివారణ గురించి వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తిరుపతి, నాగరాజు, రాజనరేందర్, మండల వ్యవసాయాదికారి ప్రభాకర్, జాతీయ పరిశోధన సంస్థ అధికారులు సొలానే, ప్రియాంక, అనిల్, శైలజ, రైతులు పాల్గొన్నారు.

### ఆధార్ కార్డు అందించే క్రమంలో
## బైక్ అదుపు తప్పి భర్త మృతి

**బెజ్జూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
బస్సులో వెళ్తున్న భార్యకు ఆధార్ కార్డు అందించే క్ర మంలో బైకు అదుపు తప్పి భర్త మృతి చెందిన సంఘటన గురువారం చింత లమానేపల్లి మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామానికి చెందిన రా మటెంకి శంకర్ (45) గురువారం తన భార్య కుమారుడిని జైపూర్ హాస్టల్ కు తీసుకెళ్లేందుకు బస్సు ఎక్కింది. ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆధార్ కార్డు తీసుకొని రాకపోవడంతో భర్తకు ఫోన్ చేసి చెప్పింది. ఆధార్ కార్డు ను తీసుకొని శంకర్ బైకుపై వస్తుండగా గుంతలో బైక్ అదుపుతప్పి కింద పడింది. శంకర్ చాతిపై బలంగా గాయంకావడంతో మంచిర్యాలలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు భార్య లు, ఇద్దరు కుమారులు, ఒక్క కుమార్తె ఉన్నారు.

## నీళ్ల బకెట్‌లో పడి బాలుడి మృతి

**వాంకిడి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తేజపూర్ గ్రామానికి చెందిన 10 నెలల బాలుడు చౌదరి తన్వీర్ గురువారం నీళ్ల బకెట్ లో పడి మృతి చెందాడు. ఏఎస్ఐ పోశెట్టి తెలిపిన వివరాల ప్రకారం తేజపూర్ కు చెందిన గిర్మాజి, సునీత దంపతులకు ఏడేళ్ల క్రి తం వివాహం కాగా ఇద్దరు కూతుళ్ల తర్వాత కుమారుడు జ న్మించాడు. తండ్రి వ్యవసాయ పనులకు వెళ్లగా తల్లి ఇంటి ప నుల్లో నిమగ్నమై ఉంది. తన్వీర్ ఆడుకుంటూ ప్రమాదవ శాత్తు నీళ్ల బకెట్ లో పడ్డాడు. గమనించిన తల్లి స్పృహతప్పి బకెట్‌లో పడిఉన్న బాబు పట్టుకొని ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బాలుడు మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.



### శాంతిని నెలకొల్పడమే
## గౌతమ బుద్ధుడి సందేశం

### బాణోత్ గజానంద్ నాయక్..



**నార్నూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రపంచంలో శాంతిని నెలకొల్పడమే గౌతమ బుద్ధుడి సందేశమని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నారు. నార్నూర్ మండల కేంద్రంలోని త్రీరత్న బుద్ధ విహార్ లో నిర్వహించిన వర్షవాస్ (బుద్ధ మరియు ధమ్మ గ్రంథ పఠనం) ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శాంతి,కరుణ, మైత్రి సందేశాన్ని అందించిన బుద్ధుడి సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని అయన సూచించారు. ప్రతి సంవత్సరం మూడు నెలలు సాగే వర్షవాస్ కార్యక్రమాన్ని ఎంతో నిష్ఠతో కొనసాగిస్తారని వర్షవాస్ నిర్వాహకులు బాలాజీ కాంబ్లే అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కర్మన్కార్ హేమలత బ్రిజులాల్ సహకార సంఘం ఇంచార్జీ చైర్మన్ సురేష్ ఆడే, లోఖండే కేశవ్ రావ్, మాజీ ఎంపీటీసీ రుక్మబాయి కాంతారావ్ దుర్గే,వినాయక్ రావ్, పుండలిక్ చాలూర్కార్, అన్నాభావు సాటే కమిటీ అధ్యక్షుడు కొర్రల మహేందర్, మస్కే కేశవ్, అవినాష్ ఆడే, సునీల్, నిర్మల బాయి, కాంబ్లే అనిత, భీంరావ్ జాడే, దయానంద్, మీనా, మాయ బాయి, చంద్రకళ, లోనా, పద్మినా బాయి, పంచశీలా, బౌద్ధ ఉపసిక ఉపసికులు పాల్గొన్నారు.



### ఆయిల్‌పామ్ సాగుపై
## రైతులకు అవగాహన

**కోటపల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మల్లంపేట రైతువేదికలో గురువారం ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ పత్తి, వరి పంటలే కాకుండా ఆయిల్‌పామ్ సాగు వల్ల అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. అంతర పంటలను సాగు చేయవచ్చన్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహక రాయితీ అందుతుందన్నారు. డీహెచ్‌ఎస్‌వో అనిత, హెచ్‌వో కళ్యాణి, మ్యాట్రిక్స్ సీఈవో ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY














# పులకరించిన పోరుగడ్డ

■ గోండు వీరునికి ఘన నివాళులు ■ జోడేఘాట్‌లో ఘనంగా కుమ్రంభీం వర్ధంతి ■ భారీగా తరలి వచ్చిన అడవి బిడ్డలు

■ పెర్సపెన్ వద్ద సాంప్రదాయ పూజలు ■ భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులు

■ వర్ధంతి సభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ■ జోడేఘాట్ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు

■ కుమ్రం భీంతో కలిసి పోరుసల్పిన 12 గ్రామాల ఆదివాసీలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వ పథకాలు, భూముల పరిరక్షణకు కమిటీ

■ టూరిజం స్పాట్‌గా జోడేఘాట్ ■ వర్ధంతి సభలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

(జోడేఘాట్ నుంచి ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి )

జోడేఘాట్ కొండలు జన సంద్రమయ్యాయి.. గూడాలన్నీ పుణ్య భూమి వైపు కదిలాయి.. మహిళలు, పురుషులు తమ ఆరాధ్య దైవనికి అడవి పూలతో నివాళ్లు అర్పించేందుకు బారులు తీరాయి.. యువకుల్లో, యువతుల్లో పాచ్యత్య సంస్కృతి ఛాయలు కనిపించినప్పటికీ తమ దైవాన్ని కొలవడంలో ఎంతో నిష్ఠత భక్తి శ్రద్దలు కనిపించాయి.. అడవి బిడ్డల్లో వచ్చిన చైతన్యాన్ని చూసి అడవి తల్లి పులకరించింది.. జోడేఘాట్ కొండలు మౌనం పాటించాయి. కుమ్రం భీం వంశస్తులు తమ సంస్కృతి, సంప్రదాయల ప్రకారం తమ పూర్వికులను స్మరించుకొన్నారు. పెర్సపెన్ కు ప్రత్యేక పూజలు చేసారు. కొమ్రం భీం 84వ వర్ధంతి సందర్భంగా గురువారం జోడేఘాట్ లో కనిపించిన దృశ్యాలు మైమరిమింప జెసాయి. దోపిడీ పిడనకు వ్యతిరేకంగా జల్.. జంగల్.. జమీన్ పై హక్కుల కోసం నిజాం నవాబులతో పోరాడి వీర మరణం పొందిన గోండు వీరుడు కొమ్రం భీం 84 వ వర్ధంతి ఘనంగా జరిగింది. వర్ధంతి సభకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెద్మ భోజ్జు, ప్రేమ్ సాగర్ రావు, హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, ఎస్పి డివి శ్రీనివాస్ రావు, భీం మనువడు కుమ్రం సోనేరావు, ఆదివాసీ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జోడేఘాట్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకొంటామని అన్నారు. జల్, జంగల్, జమిన్ కోసం, ఆదివాసుల హక్కుల సాధనకు నిజాం పాలనకు వ్యతిరేకంగా, అటవీ హక్కుల సాధనకు కొమరం భీం నిరంతరం పోరాడారని కొనియాడారు.అలాంటి ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని, వాటిని అనుసరించాలని సూచించారు.ఆ మహనీయుడి రక్తంతో తడిసిన ఈ పవిత్రమైన జోడేఘాట్ ప్రాంతాన్ని భవిష్యత్తులో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు.జోడేఘాట్ టూరిజం కోసం రూ.6 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో భూములు ఆక్రమణకు గురి కాకుండా 12 గ్రామాల పరిరక్షణ కమిటీతో పాటు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు.అర్హులైన ఆదివాసీలకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చదువుకున్న ఆదివాసీ యువకులు మత్తుకు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. గిరిజనుల కోసం ఉట్నూర్ కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.కొమురం భీం అడ ప్రాజెక్ట్, వట్టివాగు ప్రాజక్టు, పోడు భూముల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.













ప్రభాత సమాచారం
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# చరిత్ర మరువని యోధుడు కుమ్రం భీం



**ఆదిలాబాద్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం వర్దంతి వర్దంతిని పురస్కరించుకుని ఆయా పార్టీల ఆధ్వర్యంలో, ఆయా సంఘాల, యూనియన్‌ల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళ్ళర్పించారు. పట్టణంలోని కొమురం భీం చౌక్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొమురం భీం వర్దంతి నిర్వహించారు. దేశ అభివృద్ధి కోసం కొమురం భీం స్పూర్తితో అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ కొప్పుల రమేష్, నాయకులు మేకల మల్లన్న, బొబ్బిలి సుధాకర్, ఏర సుధీర్, గంపల ప్రభాకర్, ముల్కల రాజేశ్వర్, బేర దేవన్న, భగవాండ్లు, బాబన్న, పాశం రాఘవేంద్ర, వెంకటస్వామి, ప్రకాష్, మాదస్తు అర్జున్, సుభాష్, జగదీష్ పాల్గొన్నారు.

**సనాతన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో....**
సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భీం వర్ధంతిని నిర్వహించారు. కలెక్టర్ చౌరస్తాలోని భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి, గేడం మాదవ్, సూర్యకాంత్, కందుల రవీందర్, రేణికుంట రవీందర్, శ్రీనివాస్, సంతోష్, సంజీవ్, సత్యం, వేణు పాల్గొన్నారు.

**తుడుం దెబ్బ ఆధ్వర్యంలో...**
తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కుమురం భీం వర్ధంతిని వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని కుమురం భీం కాలనీలో భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆదివాసులు ఐక్యంగా ఉండి భీం స్పూర్తితో ముందుకు సాగాలని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేష్, వెట్టి మనోజ్, రేణుక, ఉయిక ఇందిరా, ముకుంద్రావ్, ఆత్రం భూజంగ్రావు, తులసిరాం పాల్గొన్నారు.

**బోరంచు ఆధ్వర్యంలో....**
కుమురం భీం వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి భీంకు ఘన నివాళులర్పించారు. కలెక్టర్ చౌరస్తాలోని భీం విగ్రహానికి పూలమాలలు వేసి సేవలను కొనియాడారు.



ఆయన వెంట మావల మండల అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఆట్ల గోవర్ధన్రెడ్డి, రహీంఖాన్, నాగరాజు, మర్సకోల గౌతం, రాజేందర్, వెంకటేష్, రంజిత్ రెడ్డి, లస్మన్న, బబ్లు ఉన్నారు.

**ఆదివాసీ సేన ఆధ్వర్యంలో...**
గుడిహత్నూర్‌లో ఆదివాసీ సేన ఆధ్వర్యంలో కొమురం భీం వర్దంతి నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలోని కుంరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజాలు నిర్వహించారు. పూలమాలలతో నివాళులర్పించారు. ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లో అవలంబిస్తున్న ప్రవేటికరణ, సరళికరణ విధానాలు





ఆదివాసుల అస్తిత్వాన్ని దెబ్బతిస్తుయన్నారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేందోర్ జలపతి, ఆదివాసి సేన జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, తుడుందెబ్బ నాయకులు ఉన్నారు.

**టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో...**
జల్ జంగల్ జమీన్ అను నినాదంతో గిరిజనుల హక్కుల కొరకు బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి అసువులు బాసిన కొమరం భీమ్ కు టీయూటీఎఫ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కొరకు అస్తిత్వం కొరకు అటవీ భూములపై పంటల సాగు చేయుటకు బ్రిటిష్ ప్రభుత్వం తో కొమరం భీమ్ కొనసాగించిన పోరాటాన్ని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి, నారాయణ, సంజయ్, కరుణాకర్ పాల్గొన్నారు.

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని



కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ నాయకుడు కుమురం భీమ్ 84 వ వర్తంతిని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు ఉపాధ్యక్షులు కుర్మే రాజన్న మండల కమిటీ అధ్యక్షులు కనక అమృత్ రావు, కార్యదర్శి మండాడి రాము జిల్లా సలహాదారులు జిల్లా పంద్రం శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు రామేల్లి భోజన్న, ఎస్. ఐ ప్రవీణ్ ఆడేం భీంరావ్ తొడషం భూమన్న, మండాడి నాగోరావ్ కోవా వెంకట్ కొడప విజయ్ గోడం జూగదిరావు మాడవి మనోహర్ వివిధ ఆదివాసీ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**ఇచ్చోడ, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం 84 వర్ధంతి పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ఆదివాసి గ్రామాలలో కొమరంభీం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇచ్చోడ మండల కేంద్రంలోని కొమరం భీమ్ చౌరస్తానుండి ఆదివాసి నాయకులు వారి సంప్రదాయ వాయిద్యం తుడుం మోగిస్తూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు.మన సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు మన హక్కుల కోసం ప్రతి ఆదివాసి ముద్దుబిడ్డ పోరాటాలు చేయాలని అలాగే మనకోసం ఏర్పాటు చేసిన చట్టాలను ఒకడు బందీగా అమలు చేసే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

**బోథ్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండల మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొముురం భీం వర్ధంతిని జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్‌లోని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివాసి తెగ కు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోథ్ మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజు, సోమన్న, బోద లక్ష్మణ్, సురేందర్ ఊశన్న అమృత్ రావు పాటిల్‌లు పాల్గొన్నారు.



జల్ జంగల్ జమీన్ కోసం, ఆదివాసీ హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన పోరాటవీరుడు ఆదివాసీల ఆరాధ్యదైవం కుమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా జోడేఘాట్ జనసంద్రం అయింది. రాష్ట్ర ప్రభుత్వం కుమరం భీం వర్ధంతిని అధికారికంగా చేపట్టడంతో జోడేఘాట్‌కు వేలాదిగా గిరిజనులు తరలివచ్చారు.

**బెజ్జూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో గురువారం కొముురం భీం వర్ధంతిని ఆదివాసి గిరిజన నాయకులు భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలోని సలుగు పెల్లి, సులుగు పెల్లి తదితర గ్రామాల్లో కొమురం భీం వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ ఆదివాసి హక్కుల కోసం చేసిన త్యాగాన్ని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ఆదివాసులందరూ కృషిచేసి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు చిన్నయ్య, రాజారాం, మధుకర్, తిరుపతి, రామయ్య, రమేష్, సంతోష్, బిక్షపతి, తలండి మల్లేష్, గెడెం తిరుపతి ,ఆత్రం నారాయణ, తలండి నాగరత్నం, ఆత్రం లాలయ్య ,కోసరి మనోహర్, పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షులు సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**ఇంద్రవెల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలకేంద్రంలో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో కుమ్రం భీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలకేంద్రంలో గోండుగూడా నుంచి కుమ్రం భీం విగ్రహ ఏర్పాటు స్థలం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఆదివాసీ గిరిజన సంప్రదాయ ప్రకారం కుమ్రం భీం జెండాకు పూజలు చేసి నూతన జెండాను అవిష్కరించారు. ముందుగా ఆదివాసీ గిరిజనులతోపాటు నాయకులు కుమ్రం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కుమ్రం భీం ఆశయ సాధన కోసం ఐక్యమత్యంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు కనక తుకారాం, ఆర్కా ఖమ్ము, ఇంద్రుపటేల్, పెందూర్ క్రిష్ణ, మెస్రం నాగ్నాథ్, కోట్నాక్ బారిన్రావ్, కుడిమేత గోద్రు. చాహకటి నాగోరావ్, జుగ్నాక్ భరత్, కోరెంగా సుంకట్రావ్, సోయం రాందాస్, పుర్కా చిత్రు, పృథ్వీరాజ్, గేడం భారత్, ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

**జన్నారం, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం వర్థంతిని గురువారం రాజ్ గొండు సేవా సమితి జన్నారం మండల అధ్యక్షుడు హనుమంతరావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు రాయిసిండం కాళీ అన్నారు. మండలంలోని ఇంధన్ పల్లి చౌరస్తా వద్ద కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం రాజులకు వ్యతిరేకంగా ఎదురొడ్డిన ధైర్యం కొమరం భీమ్ దే అన్నారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసులను ఏకం చేసి హక్కుల కోసం పోరాటం చేసిన మహా నాయకుడు ఆయన అన్నారు. అలాంటి మహా నాయకుని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తను చేసిన కృషి ఎనలేనిది అన్నారు. అలాంటి మహా నాయకుని స్మరించుకుంటూ అతని అడుగుజాడల్లో నడవా



లని కోరారు. కార్యక్రమంలో వివిధ ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు, రాయి సెంటర్ సార్ మేడి పూసం సోనేరావు, ఆదివాసి సేన అధ్యక్షులు తుమ్రం లక్ష్మణరావు, ఆత్రం నరసింగరావు,పేంద్రం వారికి రావు వసంతరావు, గంగు పటేల్ మానికిరావు సోనేరావు, బీర్ షాన్, కిషన్, జంగు రామస్వామి పటేల్ తిరుపతి పటేల్ పాల్గొన్నారు.

**ముథోల్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
జల్, జంగల్, జమీన్, కోసం కొమరం భీమ్ పోరాటం మరువలేనిదని ఎడ్‌బిడ్ మాజీ సర్పంచ్ నిమ్మ పోతన్న అన్నారు. ముథోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో గురువారం రోజు కొమరం భీం వర్ధంతిని ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దత్తాద్రి, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

**తలమడుగు, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
తలమడుగు ఆదివాసీల స్వయం పాలన కోసం జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన గిరిజనుల ముద్దుబిడ్డ కొమురం భీం 84 వ వర్ధంతిని గురువారం తలమడుగు మండల కేంద్రంలో కుమ్రంభీం 84 వ వర్దంతి నీ జరుపుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు కుమ్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుమ్రంభీం వర్దంతిని అధికారికంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలన్నారు. ఆదివాసీ నిరోద్యోగులకు ఎజాన్సీ డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని , ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అదేవిధంగా ఆదివాసి గిరిజన గ్రామాలకు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు కార్యక్రమంలో తలమడుగు గ్రామ పటేల్ దూర్వా, దర్మ్యా, నీలగిరి అశోక్,కడే స్వామి, నల్ల పద్మకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చంటి నెతుల గంగన్న, దూర్వా, నరేందర్, గోడం ప్రభాకర్, లింగన్న, ఆదివాసీలు పాల్గొన్నారు.



# బుద్ధుడు చూపిన మార్గాలతోనే ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు

### మిలింద్ నగర్‌లో ఘనంగా ముగిసిన వర్షవాస్ దివస్





**ఇంద్రవెల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
గౌతమ బుద్ధుడు సమాజంలో చూపిన మార్గాలతోనే భారత దేశంతోపాటు ప్రపంచ దేశాలో బౌద్ధమతానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని పూజ్యభంతేజీ జీవక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మిలింద్నగర్ బుద్ధ విహార్లో ఆషాడ పౌర్ణిమ, జూలై నెలలో ప్రారంభమైన బౌద్ధ వర్షవాస్ దివస్ లో భాగంగా మూడు నెలలు కొనసాగిన బుద్ధ ధమ్మ గ్రంథంపై బోధించిన ప్రవచనాలతోపాటు వర్షవాస్ దివస్ను ఘనంగా ముగింపు పలికారు. మండలకేంద్రంలోని మిలింద్నగర్ బుద్ధ విహార్ నుంచి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వరకు బుద్ధ ధమ్మ గ్రంథంలో భారీ శోభాయాత్ర నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బౌద్ధ ఉపాసకులు సాముహికంగా బుద్ధవందన, ధమ్మవందన, సంఘవందనతోపాటు త్రీషరన్, పంచశీల్ను తీసుకున్నారు అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో మిలింద్నగర్ బుద్ధ విహార్కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసి వర్షవాస్ దివస్ ప్రవచనాల ముగింపులో అందరు పాల్గొన్నారు. బుద్ధుడితోపాటు అంబేద్కర్ ప్రతిమాలకు పుష్పర్పణలు చేసి, పూజ్యభంతేజీ జీవక క్కు పాదాభివందనాలు చేశారు. అనంతరం పూజ్యభంతేజీ జీవక క్కు మహిళా ఉపాసకిల ఆధ్వర్యంలో చీవర్దానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ ప్రధానకార్యదర్శి వాగ్మారే కామ్రాజ్, కోశాధికారి కాంబ్లే సునీల్, దమ్మ చక్ర యూత్ అధ్యక్షులు వాగ్మారె నవీన్, ప్రధాన కార్యదర్శి గోపనే అరవింద్,కోశాధికారి శక్తి వాగ్మారె, బౌద్ధ ఉపాసకులు మస్కే రాజవర్ధన్, ఆనంద రావ్, గౌతం సోమోరే, అతిష్, సురజ్, భానుదాస్, కమ్రబా, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.త

### బాధ్యతలు స్వీకరించిన

# ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్





**బాసర, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసీగా సీనియర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసీగా, హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఐటీ క్యాంప్ ఆఫీస్ కి వచ్చిన ఆయనకు ట్రిపుల్ఐటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఆనంతరం క్యాంప్ ఆఫీస్ చాంబర్‌లో మాజీ వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి వీసీ గోవర్ధన్ మాట్లాడారు. ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ ఐటీకీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఉద్యోగబాధ్యతలు చేపట్టిన ఇంచార్జి వీసీకీ పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ట్రిపుల్ ఐటీ ఉద్యోగులు భాస్కర్ రేడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

# అన్ని మతాలను గౌరవించాలి

### అట్టహాసంగా ముగిసిన ఉపవాస దీక్షలు - హాజరైన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ మంత్రి వేణుగోపాల చారి, పలువురు ప్రముఖులు




**బెల్లంల్లి, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మతం ఏదైనా మానవత్వాన్ని పెంపొందించి అన్ని మతాలను సమానంగా గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి నెలకొంటుందని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం కల్వరి చర్చి నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్-షారోన్ నిర్వహించిన 50 రోజుల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. మతాల పేరుతో దేశంలో కొందరు రెచ్చగొట్టి విధ్వంసాలు సృష్టిస్తున్నారని, మతాలను రెచ్చగొట్టి ఇతర దేవుళ్లపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మతాలను, దేవుళ్లను రాజకీయాల్లోకి లాగొద్దని, కాని కొందరు దేవుళ్లను రాజకీయ ఎజెండాలోనికి లాగి మత విశ్వాసాలపై దాడులు చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలు సహేతుకమైనవి కావన్నారు. కల్వరి చర్చి నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్ ప్రపంచ శాంతి కోసం ఉపవాస దీక్షలు చేయడాన్ని అభినందించారు. అనంతరం చర్చి నిర్వాహకులు అతిథులను సన్మానించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎంఎల్‌సీ దండె విఠల్, మాజీ మంత్రి వేణుగోపాల్ చారి, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతశ్రీధర్, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



### మహిళల ఆర్థిక

# స్వావలంబన దిశగా కృషి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లను ఎంపిక చేసుకున్న లబ్దిదారులకు సెప్టెంబర్ 19 నుండి 28వ తేదీ వరకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం %డ% హాస్పిటాలిటీ మేనజ్మెంట్-హైదరాబాద్లో అందించిన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో అనేక అంశాలను పొందుపరిచి మహిళలకు అవకాశం కల్పించడంతో పాటు రుణ సదుపాయాన్ని కల్పిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, డైరీ ఫార్మ్, కోళ్ళు, చేపల పెంపకం, మీ-సేవతో పాటు వివిధ యూనిట్ల స్థాపన కొరకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల యూనిట్లను ఎంపిక చేసుకున్న లక్షెట్టిపేటకు చెందిన జమున, హాజీపూర్కు చెందిన జ్యోతి, ఈవెంట్ మేనేజ్మెంట్ను ఎంపిక చేసుకున్న హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ధనలక్ష్మిలకు ధృవపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు 70 గొర్రెలు మృతి



**సారంగాపూర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రాంసింగ్ తండాలో పిడుగు పాటుకు 70 గొర్రెలు మృతి చెందాయి. చౌహాన్ వినేష్ అనే వ్యక్తి గొర్రెలు మెపడానికి ఊరి శివారుకి వెళ్లగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. అదే సమయంలో పిడుగు పడటంతో 70 గొర్రెలు మృతి చెందాయని బాధితుడు తెలిపాడు. మృతి చెందిన గొర్రెల విలువ రూ.10 లక్షలు ఉంటుందని పేర్కొన్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

## ఎస్పీఎం ఎదుట యువకుల ఆందోళన

**కాగజ్‌నగర్, అక్టోబర్ 17 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు (జెకె) స్టాఫ్ గేట్ ఎదుట గురువారం స్థానిక యువకులు ఆందోళన చేశారు. మిల్లులో స్థానికేతరులే ఎక్కువగా పని చేస్తున్నారని ఇప్పటికైనా యజమాన్యం స్పందించి తక్షణమే స్థానిక యువకులకు అర్హతను బట్టి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. జీఎం రమేష్‌కు కాగజ్‌నగర్ డీఎస్పీ రామాంజనేయంలుకు వినతి పత్రం అందజేశారు. రాము, జయచందర్, పట్టణ వాసులు పాల్గొన్నారు.

